# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 24 అక్టోబర్ 2024

## తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08


## నా పేరు ఫోటోతో ఇంస్టాగ్రామ్ ఫేక్ ఐడి : ఎస్సై కిరణ్ కుమార్



**మల్లాపూర్, అక్టోబర్ 23 (నినాదం న్యూస్) :** మల్లాపూర్ మండల్ ఎస్సై కిరణ్ కుమార్ ప్రజలకు సైబర్ అలర్ట్ జారీ చేశారు. తన పేరు, ఫోటో తో గుర్తు తెలియని వ్యక్తులు ఇంస్టాగ్రామ్ ఫేక్ ఐడి తో మోసాలు చేస్తున్నారని హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కిరణ్ కుమార్ మాట్లాడుతూ నా పేరు ఫోటో వాడుకొని డబ్బులు పంపాలని మెసేజ్ లు పంపుతున్నారని ఆ మెసేజ్ ఎవరు స్పందించ వద్దని తెలిపారు. ఇంస్టాగ్రామ్ చాటింగ్ లో రూ 6500 త్వరగా పంపాలని రెండు గంటల్లో మళ్లీ రిటర్న్ చేస్తానని ఈ ఫోన్ నెంబర్ కు 9812626937 కు గూగుల్ పే ద్వారా పంపాలని సందేశాన్ని పంపారు. ఇలాంటి వాటిని నమ్మవద్దని ఎస్ఐ కిరణ్ కుమార్ అన్నారు. సైబర్ నేరాల వలలో పడవద్దని కోరారు

## మీ సేవకుడిని అవకాశం ఇస్తే ప్రభుత్వంతో పోరాడి సమస్యలు పరిష్కరిస్తా

- ప్రైవేటు టీచర్స్ చేస్తున్న కృషిని గుర్తించి 2 లక్షల ఆరోగ్య భీమా 10 లక్షల జీవిత బీమా
- అందించే విధంగా గొంతు వినిపిస్తా
- యాదగిరి శేఖర్ రావు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి



**కరీంనగర్, అక్టోబర్ 23(నినాదం న్యూస్) :** రామచంద్రపూర్ , సంగారెడ్డి జిల్లా ఠాగూర్ హైస్కూల్ , అక్షర హైస్కూల్ టీచర్స్ తో ఓటు అవగాహన సమావేశంలో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ,ట్రస్మా కుటుంబానికి నేను చేసిన సేవలు , గుర్తించి ట్రస్మా బలపరిచిన మద్దతు తోనే మీ ముందుకు వచ్చాను అని పార్టీలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా వచ్చాను ట్రస్మా రాష్ట్ర అధ్యక్షునిగా రాష్ట్రంలోని 33 జిల్లాల నిరుద్యోగుల, ప్రైవేటు ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్య తెలిసిన మీ సేవకుడిని అవకాశం ఇస్తే ప్రభుత్వంతో పోరాడి పెద్దల సభలో నిరుద్యోగులు , ప్రైవేటు ఉద్యోగుల సమస్యల పరిష్కార గొంతుకాక ఉండేలా మీ అమూల్యమైన ఓటు వేయడమే కాకుండా మీ స్నేహితులు , బంధువులతో కూడా ఓటు వేయించగలరని కోరడం జరిగింది మీ వాడిని గెలిపించుకోండి , మీరు వేసి ఓటు మీకు 6 సం. రాలు సేవకుడిగా ఉంటానన్ని మాట ఇస్తున్నా కరోనా సమయం లో కేసీఆర్ ప్రభుత్వం తో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న నేను కరోనా కష్ట సమయం లో ప్రైవేటు ఉపాధ్యాయులకు 25 కేజీల సన్న బియ్యం మరియు 2000 రూపాయలు రాష్ట్ర మొత్తం ఇప్పించడం జరిగింది . ప్రశ్నించే వారికి అవకాశం ఇవ్వండి అని కోరడం జరిగింది. విద్యా రంగం లో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రైవేటు టీచర్స్ చేస్తున్న కృషిని గుర్తించి 2 లక్షల ఆరోగ్య భీమా 10 లక్షల జీవిత బీమా అందించే విధంగా గొంతు వినిపిస్తా అని కోరడం జరిగింది.ఇప్పటివరకు ఎవరైతే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమంలో తమ ఓటుని నమోదు చేసుకోలేదో వారిని వెంటనే నమోదు చేసుకోవాలని, తనకి తమ సంపూర్ణ మద్దతుని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ , వర్కింగ్ ప్రెసిండెట్ ప్రమోద్ కుమార్, నాగ రమేష్ , ఉపాధ్యాయులు , సంగారెడ్డి జిల్లా ట్రస్మా బాధ్యులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు చేస్తే ఉపేక్షించేదిలేదు

- అనుమతి లేకుండా రోడ్డుపై వేసిన బోరును సీజ్ చేసిన అధికారులు

**జమ్మికుంట, అక్టోబర్ 23 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న బోర్లను బుధవారం మున్సిపల్ అధికారులు తొలగించి సీల్ వేసారు. ఈ సందర్భంగా మున్సిపల్ టిపివో శ్రీధర్, ఏఈ నరేష్, టిపిఎస్ ప్రదీప్, మున్సి పల్ సానిటరీ ఇనస్పెక్టర్ సదానందంలు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలు, బోర్లను ఎవరు ఇష్టానుసారంగా ఏర్పాటు చేసుకున్న తొలగిస్తామని వారు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పద్మశాలివాడలో అక్రమంగా బోర్ ను ఏర్పాటు చేసి న ట్లు సమాచారంతో దానిని తొలగించి, సీజ్ చేసారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేష న్ లో ఫిర్యాదు చేసారు. ల మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



## ఉద్యోగులకు నగదు రహిత హెల్త్ స్కీమ్ అమలుకు కృషి చేస్తా

- భారీ మెజారిటీతో గెలిపించండి ఎమ్మెల్సీ పదవికి వన్నెతెస్తా
- తన విద్యసంస్థల్లో చాలా మంది నిరుపేద విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పించాలి
- పెండింగ్ డీఏల విడుదల సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, అక్టోబర్ 23(నినాదం న్యూస్) :** రాష్ట్రంలో ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డీఏలను విడుదల చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని కరీంనగర్ ఆదిలాబాద్ – నిజామాబాద్ మెదక్ ప ట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పలువురు పట్టభద్రులు, ఎలక్ట్రిసిటీ ఇంజనీర్లు , చార్టెడ్ అకౌంట్ ప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తనను సంపూర్ణ మద్దతు ఇచ్చి భారీ మెజారిటీ తో ఎమ్మెల్సీ గా గెలిపిస్తే ఎమ్మెల్సీ పదవికి ఇవన్నీ తీస్తానని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను నిర్మూలించి పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో డిగ్రీ, పీజీ ప్రైవేటు కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు, విద్యార్థుల స్కాలర్ షిప్ బకాయిలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నార. రాష్ట్రంలో ఎన్నో ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలను చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు..ఈ నెల 26న జరిగే క్యాబినెట్ సమావేశంలో సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు .317 జి .ఓ తో రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి వచ్చినట్టు వెల్లడించారు. ఆ సమస్య ను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు కృషి చేస్తానన్నారు.నగదు రహిత హెల్త్ స్కీంను అమలు చేసి ఉద్యోగులు పడే ఇబ్బందులు పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్ కో డిపార్ట్మెంట్ లో ఏఈ ల కొరత తీవ్రంగా ఉందని వాటి భర్తీకి కృషి చేస్తానని అన్నారు. గతంలో పట్టభద్రుల ఓట్లతో గెలిచిన వారందరూ రాజకీయాలకే పరిమితమయ్యారని నిరుద్యోగ యువత, పట్టభద్రుల సమస్యలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.నిస్వార్థంగా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని తాను 34 ఏండ్లుగా విద్యారంగంలో క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందించి వేల మంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చానని వెల్లడించారు.తన విద్యాసంస్థలలో చాలా మంది నిరువిద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పించి ఉచిత విద్యతోపాటు వసతులు కూడా కల్పించానని ప్రస్తుతం తాను చేసిన మంచి పనుల డాటా తన వద్ద లేదని భవిష్యత్తులో కూడా తన దృష్టికి వచ్చిన నిరుపేద విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పిస్తానని వెల్లడించారు.

## నిజాంపేటలో మౌలిక వసతులు మెరుగుపరచాలి

- భాజాపా డిమాండ్
- టౌన్ ప్లానింగ్ ఏసీపీ జోష్న, ఎస్సీ సత్యనారాయణలకు వినతిపత్రం అందజేత

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేటలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించాలని నిజాంపేట్ బిజెపి శాఖ అధికారులు కోరారు. బుధవారం నిజాంపేట్ బిజెపి అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ ఏ సి పి జోత్స్న, ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ సత్యనారాయణ ను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ త్వరలోనే కార్పొరేషన్ పాలకమండలి పదవి ముగియనున్న సందర్భంలో ఇక్కడున్న పాలకమండలి ప్రజా సమస్యలను గాలికి వదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత కమిషనర్ విధులు నిర్వహించలేక దీర్ఘకాల సెలవు పైన వెళ్లడం వంటి కారణాలతో కార్పొరేషన్ పరిధిలో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా పెండింగ్లో ఉన్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు.

ముఖ్యంగా కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలలోని రోడ్లు, డ్రైనేజీల మరమ్మతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాంపేట మున్సిపల్ ఆఫీస్ నుండి మెయిన్ రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించి కమర్షియల్ షాపులు వెలుస్తున్నాయని పార్కింగ్ సదుపాయం లేకపోవడం ద్వారా వాహనదారులు రోడ్డుపైనే పార్కు చేయడం ద్వారా ట్రాఫిక్ నిలిచిపోతుండడం తో నిత్యం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.రోడ్ ఆక్రమణ వెంటనే తొలగించాలని, శ్రీరాములకుంట పార్కు పార్కింగ్ స్థలంలో వెలిసిన షాపులను తొలగించాలని డిమాండ్ చేశారు. గతంలో రేడియల్ రోడ్డు సమస్యను పరిష్కరిస్తానన్న ఎమ్మెల్యే హామీని నిలబెట్టుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. గతంలో పనిచేసిన కొంతమంది టౌన్ ప్లానింగ్ అధికారుల సహాయ సహకారాలతోనే ఇక్కడ అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయని టౌన్ ప్లానింగ్ ఏసిపి దృష్టికి తీసుకెళ్లగా వారు ఫీల్డ్ విజిట్ చేసి అక్రమ కట్టడాలను వెంటనే తొలగిస్తామని హామీ ఇచ్చినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ కాలనీలోని రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపడుతామన్నారు. నాణ్యత లేకుండా పనులు చేస్తున్న కాంట్రాక్టర్ల పైన వెంటనే చర్యలు తీసుకుంటామని ఇంజనీరింగ్ విభాగం ఎస్సీ తెలియజేశారని తెలిపారు. పార్టీలు, ప్రభుత్వాలు మారుతుంటాయని అధికారులు మాత్రం ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల పైన దృష్టి పెట్టాలని సమస్యల పరిష్కారానికి సహకరించాలని బిజెపి నేతలు సూచించారు. సమస్యలపై స్పందించిన ఇరువురి అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికైనా నిజంపేట మున్సిపల్ కార్పొరేషన్ కి ఒక ఐఏఎస్ అధికారిని కమిషనర్ గా నియమిస్తే చాలా వరకు ప్రజా సమస్యలు తీరుతాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గుప్తా, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సంతోష్, మల్కాజిగిరి పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు తో పాటు ఇతర భాజపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మట్టి టిప్పర్ బోల్తా పలువురి స్వల్ప గాయాలు



**భీమదేవరపల్లి అక్టోబర్ 23 (నినాదం న్యూస్)** : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి క్రాస్ రోడ్డు వద్ద మట్టి టిప్పర్ అతివేగంగా వచ్చి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంతో బైక్ పై ఎదురుగా వస్తున్న పలువురు కిందపడి గాయపడ్డారు. అక్కడకు చేరుకున్న ములుకనూరు పోలీసులు టిప్పర్, డ్రైవర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. గత కొన్ని రోజులుగా అతివేగంగా వెళుతూ మట్టి టిప్పర్లు తరచూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి ఓవర్ లోడుతో వెళ్తున్న లారీలను కట్టడి చేయడంలో విఫలమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఆదరి శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కలపల్లి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి, మంచాల తిరుపతి, ఉట్కూరి రాములు, ఆదరి రమేష్, మంచాల రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పింగిలి శ్రీపాల్ రెడ్డిని గెలిపించాలి



**గరిడేపల్లి అక్టోబర్ 23(నినాదం న్యూస్)** : ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పింగిలి శ్రీపాల్ రెడ్డి ని గెలిపించాలని పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ కోరారు. బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి జడ్పిహెచ్ఎస్,మోడల్ స్కూల్ పొనుగోడు జడ్పిహెచ్ఎస్ స్కూలలో మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి బొంత సైదిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఓటర్ నమోదు మరియు ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పింగిలి శ్రీపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పిలుపునిచ్చారు గతంలో మెరుగైన పిఆర్సి ఉద్యోగుల పదవి విరమణ వయసు పెంపు పిఆర్టియు మూలంగానే సాధ్యమైందని, ప్రమోషన్ల బదిలీలు వేలాది సంఖ్యలో కల్పించిన ఘనత పిఆర్టియు లకే దక్కిందన్నారు. మోడల్ స్కూల్,కేజీబీవీ స్కూల్ లో బదిలీలలో శ్రీపాల్ రెడ్డి కృషి ఎనలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జిల్లా ఎన్నికల కోఆర్డినేటర్ కందుకూరి శివశంకర్,రాష్ట్ర అసోసియేటర్ అధ్యక్షులు గోదేశి దయాకర్,కట్కూరి మధుసూదన్ రెడ్డి,కందిమల్ల సైదులు గుణగంటి శ్రీనివాస్, హెచ్ఎం ఎం.సువర్ణ, నరసకుమారి,రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ రాష్ట్ర కార్యదర్శి కామల్ల పెంటయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు పులుసు వెంకటేశ్వర్లు,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగరాజు, మండల అసోసియేట్ అధ్యక్షులు మేకల సందీప్, మండల కార్యదర్శి శంకర్రావు, మండల మాజీ అధ్యక్షులు మైనం ప్రభాకర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ వివిధ మండలాల అధ్యక్షులు అడిదల వెంకటరెడ్డి,జహీర్ ఖాన్,కందరబోయిన లింగారావ్,నాయకులు వీరస్వామి,సతీష్,నాగయ్య, కొనతం శైలజ,కందరబోయిన వీరస్వామి,రమేష్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్త ఉండాలి

### - ఎస్సై మహమ్మద్ గౌస్



సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మహమ్మద్ గౌస్ అన్నారు. మండల పరిధిలోని వసురం తండాలో బుధవారం ఎస్సై మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అపరిచిత నెంబర్లనుండి ఫోన్ చేసి బ్యాంకు అకౌంట్ నెంబరు, ఆధార్ నెంబర్లు, ఇతర పాస్వర్డు అడిగితే ఇవ్వకూడదన్నారు. జిరాక్స్ సెంటర్లు, ఆన్లైన్ సెంటర్లలో సైతం పాస్వర్డ్, ఓటిపి, వేలిముద్రలు పెట్టేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. పంటలు కోతకు వచ్చిన వేళ రైతుల అకౌంట్లో డబ్బులు జమవుతాయి కావున సైబర్ నేరగాళ్లు రెచ్చిపోయే ప్రమాదం ఉంది. ఏటీఎం సెంటర్లలో సైతం గుర్తుతెలియని అపరిచితుల చేతికి ఏటీఎం కార్డులు పిన్ నెంబర్లు ఇవ్వరాదన్నారు. ఎటువంటి లావాదేవీలైన నేరుగా బ్యాంకులకు వెళ్లి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వాణి , లక్ష్మారెడ్డి, సౌందర్య, మల్లేశం పాటు ఇతర సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అంటే వికాసం కాదు వినాశనం

- **పార్లమెంట్ ఎన్నికల్లో చావు తప్పి కన్నులు లొట్టబోయిన బీజేపీ**
- **మిత్రులను కలుపుకోవడంలో కాంగ్రెస్ విఫలం**
- **సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు**



**భీమదేవరపల్లి అక్టోబర్ 23 (నినాదం న్యూస్)** : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడుతూ బిజెపి అంటే వికాసం అంటారు కానీ బీజేపీ అంటే వినాశనం. మతం పేరుతో ఓట్లు ఎలా సంపాదించుకోవాలని పైనుంచి కింద వరకు నాయకత్వం ఆలోచిస్తుంది. బిజెపికి కొన్ని ముద్దుల /పెట్ స్టేట్స్ రాష్ట్రాలు ఉన్నాయి. ఆ జాబితాలో ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ కూడా చేరింది ఆ రాష్ట్రాలకి నిధులు ఇస్తారు రాష్ట్రపునర్విభజన చట్టంలో చేర్చిన అంశాలకు కూడా నిధులు ఇవ్వడం లేదు. బడ్జెట్ అనంతరం నిధుల కేటాయింపులో ఏం వచ్చాయో ఇప్పటికి తెలియదు. జీఎస్టీ లాంటివి పన్నులు రాష్ట్రాలు ఎక్కువగా చెల్లిస్తే కేంద్రం తక్కువగా తిరిగి ఇస్తుంది. జీఎస్టీ మీద ఇప్పటికే చాలా రాష్ట్రాలు వ్యతిరేకంగా ఉన్నాయి. పంటలకు ధరల నిర్ణయించడంలో కేంద్రప్రభుత్వం విఫలమైంది. కార్మిక చట్టాలను తొలగించారు.ఆందోళనలు చేస్తే అణిచివేయటం ఎక్కువగా జరుగుతుందని మొన్న జరిగిన ప్రొఫెసర్ సాయిబాబా మరణం కేవలం కేంద్ర ప్రభుత్వ మరణం అని అన్నారు. 90 శాతం అంగవైకల్యం ఉన్న సాయిబాబాను నిర్బంధించి పది సంవత్సరాల తర్వాత నిర్దోషిగా కోర్టు తీర్పు ఇచ్చింది. నిర్బంధించినందుకు తన శరీరక సమస్యలతో సాయిబాబా మరణించడం జరిగిందని ఉన్నారు. వరవరరావుకు బేయిలు వచ్చిన బయటకి రావడం లేదని అన్నారు. కోర్టులను వ్యవస్థలను మొత్తంబిజెపి స్వాధీనం చేసుకున్నారని అన్నారు. మిత్రులను కలుపుకోవడంలో కాంగ్రెస్ విఫలమవుతుందని తెలుపుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి సిపిఐ పొత్తు ప్రధాన కారణం అన్నారు. హర్యానా రాష్ట్రం కాంగ్రెస్ వైపు ఉన్నప్పటికీ సిపిఐ ని కలుపుకుపోవడం వలన ఓటమిచ్చిందాల్సిన పరిస్థితి వచ్చింది.సికింద్రాబాద్లోని ముత్యాలమ్మ గుడి వ్యవహారం ఇప్పటికీ సద్దుమనగకపోవడం వైఫల్యమే అన్నారు. బిజెపి వాళ్లు రోజుకు కార్యక్రమం చొప్పున దాన్ని ముందుకు తీసుకుపోతున్నారని తెలిపారు. బిజెపికి జనాల్లోకి రావాడానికి మతం తప్ప మరో మార్గం లేదని తెలుపుతూ, మతం మీద నిజంగా ప్రేమ ఉంటే హిందూ ముస్లింలు గొడవపడితే హిందువులకు నష్టం జరగదా అని అన్నారు. ఇతరమత వ్యవహారాలలో జోక్యం చేసుకున్న ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా శిక్షించాలని అన్నారు. హైదరాబాద్ నగరం ప్రశాంతతకు మారుపేరు గత 30 సంవత్సరాల క్రితం అల్లర్లు జరిగాయి అన్నారు కానీ చాలా ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. మొన్నటి లోకసభ ఎన్నికల్లో బిజెపి కి చావుతప్పి కన్నులుట్టబోయినట్టు అయిందని అన్నారు. ఇప్పుడు చంద్రబాబు, నితీష్ కుమార్ సపోర్ట్ తో ప్రభుత్వం నిలుస్తుంది అన్నారు. ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపర్లతోనే ఓటింగ్ నిర్వహించాలి అంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ కొద్దిగా సరి చేసుకుంటే సరిపోతుందని రాష్ట్రాల్లో కూడా మార్పు వస్తుందని అన్నారు. జమిలి ఎన్నికలపై ప్రశ్నించగా జమిలి ఎన్నికలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం అని అన్నారు. రాజ్యాంగంలో ఎక్కడ జమిలి ఎన్నికల ప్రస్తావన లేదని అన్నారు. సిపిఐ పార్టీ జమిలి ఎన్నికలకు వ్యతిరేకం అని స్పష్టం చేశారు. కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు ప్రజల పక్షమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం దగ్గర కావాల్సినంత నిధులు లేవని, రైతు భరోసా ఇప్పటికే వర్షాకాలం పంటకు చెల్లించలేదని రెండో పంటకు చెల్లిస్తామని తెలుపుతున్నారు కానీ అది సరికాదని అన్నారు. హైదరాబాదులోని హైడ్రా, మూసి నది పరివాహకం విషయంలో ప్రభుత్వ అవలంబిస్తున్న తీరు సరిగా లేదని అన్నారు. దీనిపై ముందుగా పేదలను గుర్తించి వారికి సరైన ఆవాసం ఏర్పాటు చేసిన తర్వాతనే ఖాళీ చేయించాలన్నారు. చాలామంది ఈ పరివాహకంలో స్థలాలు కొనుగోలు చేసి వచ్చారు అలాంటి వారిని గుర్తించి నష్టపరిహారం కింద అంతకంటే ఇంకొంచెం ఎక్కువ ప్రభుత్వం వారికి ఇస్తే బాగుంటుందని అన్నారు. ఈ ప్రాంతాలలో ముందుగా ఉన్నత వర్గాల నుంచి ప్రారంభిస్తే బాగుంటుందని, తర్వాత శ్వేతపత్రం విడుదల చేసి పేదలకు అన్యాయం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. హైదరాబాదులో జీవో 58,59 ప్రకారం రెగ్యులరైజ్ చేసి తలాలు కేటాయిస్తే సమస్య కొంతవరకు పరిశీలించినట్టు అవుతుందని తెలిపారు.

# జమిలి ఎన్నికలు దేశానికి ప్రమాదం

- **సీపీఎం పార్టీ మండల కార్యదర్శి షేక్ యాకూబ్**



**గరిడేపల్లి అక్టోబర్ 23(నినాదం న్యూస్)** : జమిలి ఎన్నికలు దేశానికి ప్రమాదవని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో జమీలి ఎన్నికలు దేశానికి హాని చేస్తాయని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికల వలన డబ్బు చాలా ఆదా అవుతుందని, పదేపదే ఎన్నికల వలన అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని అర్థం పర్థం లేని వాదనను బీజేపీ చేస్తుందని,జమిలీ ఎన్నికల నమూనాను అమలు జరిపితే రాజ్యాంగం రెండు మౌలిక పునాదులైన ప్రజాస్వామ్యం, సమైక్య విధానాలు దెబ్బతింటాయని అన్నారు. రాజ్యాంగం మౌలిక నిర్మాణాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందన్నారు. పార్లమెంట్ఎన్నికలతో పాటు రాష్ట్ర శాసనసభల ఎన్నికలు కూడా ఒకేసారి నిర్వహించడం అంటే అది కొన్ని శాసనసభల కాలపరిమితి తగ్గించేందుకు దారి తీస్తుందన్నారు.2029 నుంచి ఒకే దేశం- ఒకేఎన్నిక విధానాన్ని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్ర క్యాబినెట్ లో ప్రవేశపెట్టడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమనీ, దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ జమిలి ఎన్నికల పద్ధతి అనుకూలం కాదని చెప్తున్నా బిజెపి ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు.గత సంవత్సరం 10 రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయని ఆయా రాష్ట్రాలకు 2028లో ఎన్నికలు జరగాలని, అలాంటిది దేశంలో జమిలి ఎన్నికలు జరిగితే అప్పుడే ఏర్పడిన ప్రభుత్వాలు ఒక సంవత్సరం లేదా అంతకంటే తక్కువ సమయం మాత్రమే అధికారంలో ఉంటాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాన్ని మార్చుకొని మెజార్టీ ప్రజల, రాజకీయ పార్టీల నిర్ణయాన్ని గౌరవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమీనా, ప్రమీల,సుజాత,నిమ్మల సైదులు,ఎల్లమ్మ,పెంటమ్మ, రమణ,అరవింద్,కళమ్మ, అజీమా,విజయ్ తదితరులు పాల్గొన్నారు

## ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి

### 5 శాతం లేని వారికి 10 శాతం రిజర్వేషన్ల...?

### అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్

**భీమదేవరపల్లి అక్టోబర్ 23 (నినాదం న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొన్న నియామకాలు చేపట్టిన డీఎస్సీ ఉపాధ్యాయ ఉద్యోగాలలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలు చాలా నష్టపోయారని అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలు 6వ ర్యాంకు వచ్చిన బి.సి ,డి కేటగిరీలోని వ్యక్తికి ఉద్యోగం రాకుండా 42వ ర్యాంకు వచ్చిన ఈడబ్ల్యూఎస్ కేటగిరిలో వ్యక్తికి ఉద్యోగం వచ్చింది. 61వ ర్యాంక్ వచ్చిన ఎస్సీ కేటగిరి లో ని వ్యక్తికి ఉద్యోగం రాకుండా, 452 ర్యాంకు వచ్చిన ఈడబ్ల్యూఎస్ కేటగిరీలోని వ్యక్తికి వచ్చిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొని ఉందని, రెండు శాతం ఉన్న అగ్రకు



లాలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించా రు. ఉపకార వేతనాల విషయంలో కూడా ఎస్సీ కేటగిరీలోని విద్యార్థి కి 2 లక్షల లోపు ఆదాయం సర్టిఫికెట్ తెచ్చుకుంటే, బీసీలు 3 లక్షల వరకు ఆదాయం సర్టిఫికెట్ తెచ్చుకోవాల్సి ఉండగా, ఈడబ్ల్యూఎస్ కేటగిరి లో మాత్రం 8 లక్షల వరకు అనుమతించడం ఇది దేనికి సంకేతం అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ సవరణలు చేసి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ తీసుకువచ్చింది అని ఇది దుర్మార్గపు చర్య అని అన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పోలీసు అమరవీరుల సంస్మరనార్ధం
# రక్తదాన శిబిరం ఏర్పాటు

- కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా పోలీస్ అమరవీరుల వారోత్సవాలు
- రక్తదానం చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్



**కరీంనగర్, అక్టోబర్ 23(నినాదం న్యూస్) :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా బుధవారంనాడు కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలోని పరేడ్ గ్రౌండు నందు రక్తదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలను కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. కమీషనరేట్ లోని అన్ని విభాగాలకు చెందిన పోలీసు అధికారులతో పాటు కమీషనరేట్ శిక్షణ కేంద్రంలోని శిక్షణ కానిస్టేబుళ్లు సైతం ఇందులో పాల్గొన్నారన్నారు. దాదాపు 200 మంది రక్తదానం చేసారని తెలిపారు. సేకరించిన ఈ రక్తాన్ని కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అందిస్తున్నామన్నారు. పోలీసులతో పాటు ప్రజలు కూడా వచ్చి స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ శాంతి భద్రతలు ఎ. లక్ష్మీనారాయణ , అడిషనల్ డీసీపీ ఏ ఆర్ అనోక్ జయ్ కుమార్ లతో పాటు ఏసీపీలు విజయ్ కుమార్ , మాధవి , నరేందర్ , వెంకటరమణ, కమిషనరేట్ లోని ఇన్స్పెక్టర్లు కోటేశ్వర్ , విజయకుమార్, జాన్ రెడ్డి, స్వామి , ప్రకాష్ గౌడ్ , రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్, కుమార స్వామి, జానీమియా , శ్రీధర్ రెడ్డి ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పారదర్శకంగా విచారణ జరిగేలా చూడండి

- అధికారుల అనే పక్షపాత ధోరణి చూపవద్దు
- చట్టాలపై పూర్తి నమ్మకం ఉంది
- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్



**కరీంనగర్, అక్టోబర్ 23(నినాదం న్యూస్) :** ప్రజా సమస్యలపై మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ ని కలిసేందుకు వెళ్లిన మాజీ కార్పొరేటర్ వెండి చంద్రశేఖర్ ను అవమానించిన సంఘటనపై త్వరితగతిన విచారణ జరిపి తనకు తగిన న్యాయం చేయాలని కోరుతూ న్యాయవాది జక్కనపల్లి గణేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వినతి పత్రం సమర్పించారు. 44వ డివిజన్ కి తన భార్యా మెండి శ్రీలత ప్రాతినిథ్యం వహిస్తుందని, అభివృద్ధి నిధుల విషయమై నగర మేయర్ సునీల్ రావుని ప్రశ్నించగా తనను సైతం అవమానించారని తెలిపారు. ఈ రెండు సంఘటనలపై తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయగా, విచారణకు ఆదేశించారని, తాము ఫిర్యాదు చేసిన వ్యక్తుల ఫోటో కాల్ దృష్టిలో పెట్టుకోకుండా, పూర్తిస్థాయిలో పారదర్శకంగా విచారణ జరిపి నివేదిక పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ క్లబ్ అధ్యక్షులు కుమార్, బ్రాహ్మణపల్లి యుగంధర్, మహమ్మద్ జమీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లిలో హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలి

- కాంగ్రెస్ నేతల వినతికి సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి సానుకూలత



**కరీంనగర్, అక్టోబర్ 23(నినాదం న్యూస్) :** గన్నేరువరం మండలం గుండ్లపల్లి క్రాస్ రోడ్డు నుంచి గుండ్లపల్లి గ్రామానికి వెళ్లే హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) ను గుండ్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం సుడా కార్యాలయంలో చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు.అంతకు ముందు వారు చైర్మన్ ను శాలువాతో సత్కరించారు. సుడా పరిధిలో ఉన్న గుండ్లపల్లి గ్రామాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వంగాని, అప్పటి సుడా చైర్మన్ గాని ఏ మాత్రం పట్టించుకోలేదని వారు తమ ఆవేదనను వెళ్లబుచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చొరవతో గుండ్లపల్లి శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదని, గుండ్లపల్లి నుంచి పొత్తూరు వరకు డబుల్ రోడు నిర్మాణానికి 72 కోట్ల రూపాయలు మంజూరు చేయించారని, ఈ ఈ రోడ్ పూర్తయితే ఈ మార్గంలో రద్దీ మరింత పెరిగే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎక్స్ రోడ్ లో వాణిజ్య సముదాయాలు వెలిశాయని, వర్తక,వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయని వారు పేర్కొన్నారు. గుండ్లపల్లి ఎక్స్ రోడ్ నుంచి గన్నేరువరం, బెజ్జంకి, కోహెడ, తిమ్మాపూర్ మండలాలకు వెళ్లే వారికి కూడలిగా మారిందని, ఈ మార్గంలో వాహనాల రాకపోకలు జోరుగా సాగడమే కాకుండా ప్రజలకు కూడా ఈ మార్గంలో పెద్దసంఖ్యలో నిత్యం వెళుతుంటారని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. గుండ్లపల్లి గ్రామం నుంచి గుండ్లపల్లి క్రాస్ రోడ్ వరకు ఒకటిన్నర కిలోమీటర్ దూరం వరకు రోడ్డుకు ఇరువైపుల వీధి దీపాలతోపాటు కూడళ్ల వద్ద హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, ఇందుకు సుమారు 40 లక్షల రూపాయల మేరకు వ్యయం అవుతుందని వారు పేర్కొన్నారు.దుకు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని,అలాగే గ్రామ అభివృద్ధిలో సహకరించాలని వారు కోరారు.సుడా చైర్మన్ ను కలిసిన వారిలో వంగల నరసింహారెడ్డి, వంగల సత్యనారాయణ రెడ్డి, రాజిరెడ్డి, రామిరెడ్డి, బి. రాజేందర్ రెడ్డి, పి. సత్యనారాయణ,ధర్మపురి శ్రీనివాస్, ప్రశాంత్, చింతల పరుశరాములు తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలపై సీడీఎంఏ ఆఫీస్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల అక్టోబర్23 (నినాదం న్యూస్) :** మున్సిపల్ కార్మికుల సమస్యలపై సి డి ఎం ఏ ఆఫీస్ వద్ద ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహా కార్యదర్శి అలీ దేవేందర్ అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి పట్టణ కేంద్రంలో ఈనెల 25వ తారీకున మున్సిపల్ కార్మికుల సమస్యలపై సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ ఆధ్వర్యంలో సి డి ఎం ఏ ఆఫీస్ వద్ద ధర్నా ర్వహించనున్నారు.ధర్నాకు సంబంధించి శంకర్పల్లి కమిషనర్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ నూతన పిఆర్సి లో కనీస వేతనం 26,000 నిర్ణయించాలని,కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్ పద్ధతుల్లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బంది అందరిని పర్మనెంట్ చేయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోఇస్తున్న వేతనాలు అమలు చేయాలని కార్మికుల ఇతర సమస్యలు పరిష్కరించాలని, జీవో ఆర్టీ నెంబర్ 1037లో ప్రతిపాదించిన మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ సేవలను థర్డ్ పార్టీకి అప్పజెప్పాలని నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తదితర డిమాండ్లపై 25వ తారీఖున సిడిఎంఏ కార్యాలయం వద్ద రాష్ట్ర వ్యాప్త ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బిసోల్ల రమేష్, కోశాధికారి రాములు శాంతయ్య శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలి

- బస్సుల కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రోడ్డెక్కిన విద్యార్థులు



**చేవెళ్ల అక్టోబర్ 23 (నినాదం న్యూస్) :** విద్యార్థుల సంఖ్యను అనుగుణంగా సమయానికి బస్సులు నడపాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అకుమార్ అన్నారు.బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బస్సుల సమస్యల పరిష్కరించాలని మండల కేంద్రంలో బస్ స్టేషన్ ఎదురుగా పెద్ద ఎత్తున రాస్తారోక నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కళాశాలల , పాఠశాలల సమయానికి అనుగుణంగా ఆర్టీసీ అధికారులు విధంగా గ్రామాలకు బస్సులు నడపాలని డిమాండ్ చేశారు చాలా గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేక విద్యార్థులు పాఠశాలలకు, కళాశాలలకు రావడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు సాయంత్రం అయితుందంటే బస్టాండ్ విద్యార్థులతో నిండిపోతుందని ఒక బస్సుల్లో చాలామంది విద్యార్థులు వెలాడుతూ ప్రయాణాలు చేస్తున్నారని విద్యార్థులకు ఏమైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బేగరి తేజ, సాయి గణేష్ , చరణ్ గౌడ్, సమీర్, చందు, నవీన్, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్

## ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**మహేశ్వరం, అక్టోబర్ 23 ( నినాదం న్యూస్) :** విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు ఓం శ్రీకృష్ణ అన్నారు. బుధవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని తెలంగాణ ఫ్లయింగ్ వాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫోర్త్ సీనియర్ నేషనల్ ఫ్లయింగ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో విజేత నిలిచిన విద్యార్థులకు అతిథులుగా హాజరై ప్రతిభ సాధించిన విద్యార్థులకు మెమొంటో సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం విద్య విషయంలో ప్రత్యేక చొరవతో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న డిజిటల్ టెక్నాలజీ రంగంలో విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు విద్యను కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కావున విద్యార్థులు బాగా చదువుకుని తమ తమ లక్ష్యాన్ని సాధించాలని, విద్యార్థులందరూ కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఆరోగ్య దృశ్య పరిశుభ్రత పరిరక్షణ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమి పాఠశాల యజమాన్యం పోకల మనోహర్, గౌతమి స్కూల్ ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, డైరెక్టర్ రాజేష్, శరత్, సిబ్బంది అభిమానులు విద్యార్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఐ శంషుద్దీన్‌కు ఘన సన్మానం




**మహేశ్వరం, అక్టోబర్ 23 ( నినాదం న్యూస్) :** చారకొండ ఎస్ ఐ శంషుద్దీన్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనను నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం చారకొండ మండలం అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండె వెంకట్ గౌడ్, మండల అధ్యక్షులు బలరాం గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. అంజయ్య, పి ఏ ఎస్ సి ఎస్ డైరెక్టర్ జగన్మోహన్, మాజీ ఎంపిటిసి జి. లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, శంకర్ గౌడ్, యూత్ అధ్యక్షులు గణేష్, శివ, జె శ్రీనివాస్, కిషన్ సెల్ అధ్యక్షులు డి. వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకట్ యాదవ్, ఎల్. లక్ష్మణ్ గౌడ్, సి. హెచ్ వెంకట్ గౌడ్, ఏ. శ్రీనివాస్ నేత, కే. శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం.డి సత్తార్, బుధవారం స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు అడ్వాన్స్ గా దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ, మిఠాయిలు పంచుతూ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఎస్ ఐ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పలువురు సభ్యులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# నడ్డి విరుస్తున్న గతుకుల రోడ్డు

- ప్రయాణం నరకం
- పట్టించుకోని ఆర్అండ్బీ అధికారులు
- ఆందోళన చెందుతున్న ప్రయాణికులు







**మంగపేట, అక్టోబర్ 23 ( నినాదం న్యూస్ ) :** రోడ్డంతా గతుకులు, గోతులే. వాహన వేగం పెంచాలంటే చుక్కలే. వాహనం డొల్ల, ఒళ్లు గుల్ల. ఇదీ ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రం నుండి ఏటూరునాగారం మండలంలోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ వరకు ఉన్న రహదారి పరిస్థితి. బూర్గంపహాడ్ ఏటూరునాగారం ప్రధాన రహదారిలో ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రం నుండి ఏటూరునాగారం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వరకు ఉన్న రహదారి పలు చోట్ల గోతుల మయంగా మారింది. మంగపేటలో గంపోనిగూడెం బీసీ హాస్టల్ సమీపంలో ఉన్న కల్వర్టు వద్ద పెద్ద గొయ్యి ఏర్పడి లోయను తలపిస్తుంది . దీంతో కల్వర్టు వద్ద ప్రమాదభరితంగా మారింది. దొంగల ఒర్రె వద్ద కూడా కల్వర్టు వద్ద గోతులు ఏర్పడి ప్రమాదకరంగా తయారయింది. గతుకుల రోడ్డు ప్రమాదాలకు నెలవుగా మారుతుంది. ఈ రోడ్డుపై అడుగడుగునా గోతులతో పాటు పలు చోట్ల లోయలను తలపించేలా గొయ్యిలు ఏర్పడడంతో ఈ రోడ్డుపై వెళ్ళాలంటే ప్రయాణం కత్తి మీద సాముల మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. అయినా ఆర్ అండ్ బీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడాన్ని పలువురు ప్రయాణికులు, వాహన చోదకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ ప్రధాన రహదారి వెంట నిత్యం వందలాది వాహనాలు వెళుతుంటాయి . ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కల్వర్టు వద్ద ఏర్పడిన గోతులను పూడ్చడంలో ఆర్ అండ్ బీ అధికారులు నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. రహదారిపై ఏర్పడిన గోతులను పూడ్చకపోవడంతో రహదారిపై ప్రయాణించే వాహనాలు, వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు . ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి మంగపేట ఏటూరునాగారం మధ్య రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గోతులను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రయాణికులు, వాహన చోదకులు కోరుతున్నారు.

# అంబేద్కర్ జోలికొస్తే ఊరుకోం : బగ్గుమన్న అంబేద్కర్ సంఘాలు




**చేవెళ్ల అక్టోబర్ 23( నినాదం న్యూస్):** హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద గల ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, విగ్రహం చుట్టూ గోడను నిర్మించడాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, చేవెళ్ల అంబేద్కర్ సంఘం, సమతా సైనిక్ దళ్ సంఘాలు తీవ్రంగా ఖండించారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సామాజిక ఉద్యమాలకు కేంద్ర బిందువుగా ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రహరీ నిర్మించడం ఉద్యమాలను అణిచివేయడమేనని అన్నారు. దళితులపై ఎన్నో దాడులు జరిగిన పట్టించుకోని ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పూనుకోవడం సరికాదన్నారు. ముందుగా కులరాహిత సమాజాన్ని నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సున్నపు ప్రవీణ్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మాహేష్, రాష్ట్ర మీడియా కార్యదర్శి పానగారి యాదగిరి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు తెరుపల్లి ప్రవీణ్, మైలారం సుబ్రహ్మణ్యం, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు కావాలి గణేష్, సమత సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాచనపల్లి రామస్వామి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మాచనపల్లి రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పాలనపై నమ్మకంతో స్వచ్ఛందంగా బీజేపీ సభ్యత్వం నమోదు

- కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బిజెపి సభ్యత్వ అభ్యాన్ కార్యక్రమంలో భాగంగా గాజులరామారం డివిజన్ శివ సాయి హిల్స్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలోని సభ్యులందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని వారి వారి సభ్యత్వాలు నమోదు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అందిస్తున్న సుపరి పాలనపై నమ్మకంతో స్వచ్ఛందంగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని వారికి సంబంధించిన వారితో కూడా సభ్యత్వం చేయించుకుంటున్నారని కార్పొరేటర్ రావుల శేషగిరి వివరించారు. ఈ కార్యక్రమాన్నివిజయవంతం చేసినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, కాలనీ ప్రధాన కార్యదర్శి మహేష్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్, సీనియర్ నాయకులు శ్రీధర్, శ్రీనివాస్ కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## రేవంత్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయండి

### నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు రాపోల్ నవీన్ కుమార్



**గరిడేపల్లి అక్టోబర్ 23(నినాదం న్యూస్ ):** కేటీఆర్,హరీశ్‌రావును బుల్డోజర్లతో తొక్కిస్తానని సీఎం రేవంత్ రెడ్డి బెదిరింపులకు పాల్పడటంపై బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి పై సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై చలిగంటి నరేష్ కి ఫిర్యాదు చేశారు. రేవంత్ రెడ్డి బెదిరింపులతో తమ నాయకుల భద్రతపై తమకు ఆందోళన కలుగుతున్నదని పేర్కొన్నారు. హింసను ప్రేరేపించే విధంగా మాట్లాడిన రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేసి,చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిలా కాకుండా ముఠా నాయకుడిగా ప్రవర్తిస్తున్నాడని విమర్శించారు.పాలన చేతకాక అసహనంతో అశాంతి లేపే కుట్రకు తెరలేపుతున్నారని మండిపడ్డారు. రేవంత్ వాడుతున్న ఆటవిక భాష శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తోందని అన్నారు.వీపు చింతపండు చేస్తా అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతున్నా రేవంత్ బండ బూతులు పెరుగుతున్నాయి తప్ప తగ్గడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.రేవంత్ పై తక్షణమే క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి పల్లెపంగ నాగరాజు, మండల బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి రాంసైదులు, మధు,నందిపాటి నరహరి, బుడిగే సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్‌టియు మండల అధ్యక్షుడిగా మహమ్మద్ రజాక్





**జమ్మికుంట,అక్టోబర్ 23,(నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో గల ధర్మారం పాఠశాలలో బుధవారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జమ్మికుంట మండల శాఖ సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో జమ్మికుంట మండలానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.. ఎస్టియు జమ్మికుంట మండల శాఖ అధ్యక్షుడు యం డి రజాక్ పాషా ప్రధాన కార్యదర్శిగా మేడుదుల నాగరాజు, ఆర్థిక కార్యదర్శిగా కుర్ర సమ్మయ్య ,అసోసియేట్ అధ్యక్షుడు దేవునూరి రఘు,కార్యదర్శులుగా కే మహేందర్, విఐ యం శ్రీనివాస్, బి రాజు, జిల్లా కౌన్సిలర్ పురుషోత్తమూర్తి ఎస్ రాజమౌళి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..ఎన్నికల పరిశీలకులుగా కోట శ్యాం కుమార్ వ్యవహరించినారు.. వీరి నియామకం సహకరించిన జిల్లా అధ్యక్షులు పిఆర్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కట్ట రవీంద్ర చారి లకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు...

## కళ్యాణ లక్ష్మీ షాదీముబారక్ చెక్కుల పంపిణీ



**కొడంగల్ నినాదం:** మద్దూరు మండలంలోని పల్లెర్ల, మద్దూరు, రెనివట్ల, జాదవరావు పల్లె, దోరెపల్లి, గ్రామాల్లో లబ్ధిదారులకు కొడంగల్ కడ అధికారి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా పిఎసియస్ ఛైర్మన్ మోమినాపూర్ నర్సిములు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అని అన్నారు. కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ ఎత్తున నిధులు విడుదల చేశారని, పనులు కొనసాగుతున్నాయనీ ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ మహేష్ గౌడ్, మాజీ జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, సంజీవ్, యాదగిరి పటేల్, అశోక్ గౌడ్, వీరేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ నాయక్,దిడ్డి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# యువతను ఓటరు జాబితాలో చేర్చండి: తహసీల్దార్ విజయ్ కుమార్




**కొడంగల్ నినాదం:** 18ఏళ్ళు నిండిన ప్రతిఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చాలని ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ,నూతనంగా రూపొందించిన ఓటరు జాబితా ను గ్రామాల్లో వార్డుల వారీగా పరిశీలించి, జాబితాలో తప్పిపోయిన వారిని,18 ఏళ్ళు నిండిన జాబితాలో నమోదుకానీ యువతీ యువకుల ను,ఓటరు జాబితా లో చేర్చేందుకు అధికార ులకు సహకరించాలని, ఇటీవల మరణించిన వారిపేర్లు తొలగింపు ను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత, ఆయా పార్టీల నాయకులు,కృష్ణంరాజు, వెంకటయ్య, గుల్షన్, రమేష్ బాబు, ప్రజాసంఘాల నాయకులు బుస్స చంద్రయ్య, కొత్తూరు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమరుల యాదిలో...

### - మరిపెడ లో కొవ్వొత్తులతో ర్యాలీ
### - పోలీస్ అమర వీరులకు నివాళులు
### సీఐ రాజ్ కుమార్



**డోర్నకల్ /మరిపెడ అక్టోబర్ 23(నినాదం న్యూస్ ):** వీధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు సిబ్బంది త్యాగలను స్మరించుకుంటూ మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో పోలీస్ స్టేషన్ నుండి కార్గిల్ సెంటర్ వరకు సీఐ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతాలను కాపాడడమే లక్ష్యంగా పోలీసులు విధులు నిర్వహిస్తారు.24 గంటలపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అండగా ఉంటారు.దేశ సరిహద్దుల్లో సైనికులు దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం అర్పిస్తారు.శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు తమ ప్రాణాలను అర్పిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు సతీష్,సంతోష్,ఝాన్సీ,మరిపెడ పోలీస్ సిబ్బంది ఇంకా తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డు పనులను త్వరగా ప్రారంభించాలి



**మహేశ్వరం, అక్టోబర్ 23,(నినాదం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయంలో హెచ్ ఆర్‌డిసిఎల్ అధికారులతో సమావేశం అయిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి సమావే శంలో ఆర్ సిఐ రోడ్డు నుండి ఏర్ పోర్టు హెూటల్ వరకు ఆరు లైన్ల రోడ్డు పను లను త్వరగా ప్రారంభించడానికి అవసరమైన సూచ నలను చేశారు. అనంతరం రోడ్డు హద్దులను అధికారులతో కలసి పరిశీలించారు. కార్య క్రమంలో హెచ్‌ఆర్‌డిసీ ఎల్ఈఈ విజయ్ కుమార్, డీఈఈ నర్సింహ రాజు, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్ గంగుల ప్రభాకర్ రెడ్డి మరియు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్లో విద్యార్థులతో ఓపెన్ హౌస్



**ధర్మారం అక్టోబర్ 23 (నినాదం న్యూస్)** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాలలో భాగంగా పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని ఎస్సై శీలం లక్ష్మణ్ విద్యార్థులతో నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ పోలీస్ స్టేషన్ పరిసరాల గురించి స్టేషన్‌లో సిబ్బంది గురించి పోలీసులు నిర్వర్తించు వివిధ డ్యూటీలను గురించి వారికి వివరిం చారు. విద్యార్థులను మంచిగా చదువుకోవాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఫోన్ లతో కాలక్షేపం చేయకుండా ఉండాలని విద్యా ర్థులకు సూచించడం జరిగింది. . కార్యక్ర మంలో ఎస్సై మరియు ఏఎస్సైలు సురేందర్ రెడ్డి అబ్దుల్ జలీల్ , పిసి లు సందీప్, రజనీకాంత్, సుందర్ సింగ్, రమేష్‌లు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు.

### మార్కెటింగ్ శాఖ ఆర్ జె డి ఏం శ్రీనివాస్.



**జమ్మికుంట, అక్టోబర్ 24 (నినాదం న్యూస్)** రైతులను మోసగిస్తే చర్యలు తప్పవని అలాగే రైతులు తేమ లేకుండా ఉండే పత్తిని తీసుకొని వచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని వరంగల్ మార్కెటింగ్ శాఖ ఆర్ జె డి ఎం శ్రీనివాస్ అన్నారు.జమ్మికుంట పట్టణంలోని పత్తి వ్యవసాయ మార్కెట్లో బుధవారం రోజున ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ కొనుగోలు కేంద్రాన్నివరంగల్ మార్కెటింగ్ శాఖ ఆర్జేడియం శ్రీనివాస్. పాల్గొన్న వరంగల్ ఆర్డి డిడి ఎం పద్మావతి, కరీంనగర్ డిఎంఓ ప్రకాష్,ఆర్డిఓ రమేష్ బాబు, సీసీఐ ఇంచార్జ్ చంద్ర శేఖర్ తో పాటు జమ్మికుంట మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఆర్ మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ జె డి ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు 8 నుండి 12% వరకు మాత్రమే ఉన్న పత్తిని తీసుకొని రావాలని, పత్తిని విక్రయించిన కొద్ది గంటల్లోనే డబ్బులు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గ్రామాలలో దళారుల మాటలు నమ్మి మోసపోకూడదని రైతులు పండించిన పంటను నేరుగా వ్యవసాయ మార్కెట్ కు తీసుకొని వచ్చి సీసీఐకి విక్రయించాలని సూచించారు. సీసీఐకి విక్రయించే రైతులు ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్, పట్టాదారు పుస్తకం తో పాటు రైతుకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలియజేయాలని సూచించారు. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని మద్దతు ధర కంటే తేమ తక్కువగా ఉన్నప్పటికీ ధరలు తగ్గించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు సైతం నేరుగా సిసిఐకే పత్తిని విక్రయించేలా చూడాలని కోరారు.